2 లో..



## కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ ఖాయం

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి




ఆదివారం 08 ఫిబ్రవరి 2026 పేజీలు : 14



## 12న జరిగే సార్వత్రిక సమ్మెకు ఐద్వా మద్దతు

ఈనెల 12నదేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె కు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మద్దతిస్తుందని ఆ సంఘం జాతీయ కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూమనువాదాన్ని ప్రజలపై రుద్దాలని చూస్తుందన్నారు.

### 48 డివిజన్‌లలో పార్టీ అభ్యర్థులను భారీ
# మెజార్టీతో గెలిపించాలి

రోడ్ షో లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు
నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో విస్తృత ప్రచారం

12 లో..



## లోకాయుక్త న్యాయమూర్తికి సాగర్‌లో ఘన స్వాగతం



నాగార్జునసాగర్,ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త న్యాయమూర్తి ఏ రాజశేఖర్ రెడ్డి శనివారం నాగార్జునసాగర్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి నిడమనూరు కోర్టు సూపర్డెంట్ చంద్రశేఖర శర్మ, ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ లో ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన లోకాయుక్త న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ టూరిజం వసతి గృహం విజయ విహార్ కి చేరుకున్నారు ఈ సందర్భంగా పోలీసులు ఇచ్చిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు కార్యక్రమానంతరం సాయంత్రం తిరిగి బయలుదేరి వెళ్లారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను
# గెలిపిస్తేనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

2 లో..





చౌటుప్పల్, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)

: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికలలో గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం 8, 7 వార్డులలో, బంగారిగడ్డలోని 16, 20, వార్డులలో జాతీయ రహదారి వెంట ఉన్న 14వ వార్డులో శనివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా తిరిగి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒకటొకటిగా అమలు చేస్తుందన్నారు. నూతనంగా రేషన్ ...మిగతా 2లో

# కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ ఖాయం

**ఫిబ్రవరి 16న మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం!**

**అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్..**

**వార్డుల్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సుడిగాలి పర్యటన**

**కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం.**

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 07( ప్రజాజ్యోతి)**

కోదాడ మున్సిపాలిటీలోని 35 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతుందని, ఫిబ్రవరి 16న కాంగ్రెస్ అభ్యర్థులే మున్సిపల్ పీఠాన్ని అధిరోహిస్తారని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె పట్టణంలోని పలు వార్డుల్లో 14, 19, 22, 26,29,32,34, 35 సుడిగాలి పర్యటన చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సాధకబాధకాలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

**అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్:**

ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పట్టణ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించినట్లు తెలిపారు.ముఖ్యంగా పట్టణంలో ప్రజల చిరకాల కోరిక అయిన 100 పడకల ఆస్పత్రి పనులను వేగవంతం చేశామని, పట్టణంలోని అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు.

**సంక్షేమ పథకాలే గెలుపు గుర్రాలు:**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 3.17 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని పెంచాయని ఆమె పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, వీటిని చూసి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.ఫిబ్రవరి 16న కాంగ్రెస్ అభ్యర్థులే మున్సిపల్ పీఠాన్ని అధిరోహిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

**వార్డుల వారీగా ముమ్మర ప్రచారం:**

శుక్రవారం ఆమె పలు వార్డులలో పార్టీ ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించి, అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రజల అవసరాలు తెలిసిన అభ్యర్థులనే తాము బరిలోకి దించామని, ప్రతి వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థుల విజయం అనివార్యమని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని, గత పదేళ్లలో జరగని అభివృద్ధిని తాము చేసి చూపిస్తామని ఆమె హామీ



ఇచ్చారు.కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అస్తం గుర్తుకు ఓటు వేసి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో చింతకుంట్ల లక్ష్మారెడ్డి, వంగవీటి రామారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, మహబూబ్ జానీ,పారా సీతయ్య,కందుల కోటేశ్వరరావు, రామిని శ్రీనివాస్, ఎడవల్లి బాల్ రెడ్డి, షేక్ బషీర్, మందలపు శేషయ్య, వార్డు అబ్జర్వర్లు, వార్డు ఇన్చార్జులు పాల్గొన్నారు.

# 12న జరిగే సార్వత్రిక సమ్మెకు ఐద్వా మద్దతు

**ఐద్వా జాతీయ నాయకురాలు మల్లు లక్ష్మి**

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 07,( ప్రజాజ్యోతి ):**

ఈనెల 12నదేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె కు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మద్దతిస్తుందని ఆ సంఘం జాతీయ కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూమనువాదాన్ని ప్రజలపై రుద్దాలని చూస్తుందన్నారు. కార్మిక చట్టాలను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్లను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని దీని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కొనసాగించకుండా వి బి రామ్ జి రామ్ పేరుతో గ్రామీణ కూలీలకు పొట్ట కొట్టే విధంగా వ్యవహరి స్తుందన్నారు. గతంలో పథకానికి రూ.3లక్షల కోట్లు కేటాయించగా నేడు వాటిని తగ్గించి 95 కోట్లు మాత్రమేకేటాయించిందన్నారు. పథకంలో ఎక్కువగామహిళలున్నారని పథకానికి అవసర మయ్యే నిధుల కేటా యింపులో వివక్ష చూపు తుందన్నారు. రాష్ట్రం 40శాతం భరిస్తే కేంద్రం 60శాతం భరిస్తుంది అన్న విధానం తప్పని విమర్శించారు. ఐద్వా పోరాటం వల్లనే ఆస్తిలో మహిళలకు హక్కు, లైంగిక వేధింపు చట్టం నిర్భయ లాంటి చట్టాలు వచ్చాయని ఇవన్నీ పోరాట ఫలితాలన్నారు. బిజెపి ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడి మహిళలను అవమానించే విధంగా వ్యవహరిస్తుందన్నారు. కాలం చెల్లిన మనువాద సిద్ధాంతాన్నితీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అదేవిధంగారాజ్యాంగాన్ని కూడా మార్చాలని చూస్తున్నట్టున్నారన్నారు. చదువుకునే పసిపిల్లల మనసులు మార్చేందుకే భగవద్గీతను పాఠ్యాంశంగా చేస్తున్నారని ఇది ఒకరకంగామతోన్మాదాన్ని పెంచడమేనన్నారు. విద్యా విషయంలోనూ సరిపోను బడ్జెట్ ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల్లో ల్లో ఏ ఒక్కటీ అమలు చేయటం లేదని కేవలం ప్రతిపక్షా లను దురుసు మాటలతో దూషించటం తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఏమి చేయలేద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ ఇవ్వకపోతే ఉద్యమాలు చేయటం తప్పదన్నారు. ఐద్వా నల్లగొండ జిల్లా కార్యదర్శి ప్రభావతి మాట్లాడుతూ చట్టాలు ఎన్ని వచ్చిన మహిళలకు అన్యాయం జరుగుతుందని వాటిపై ఉద్యమించకతప్పదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని బేటి పడావో బేటి బచావో అనే నినాదం ఎటుపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టారు కానీ బస్సుల సంఖ్య పెంచకపోవడం సముచితం కాదన్నారు. సంఘాలకు వడ్డీ లేని రుణాలు కేటాయించ లేదని విమర్శించారు. సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, సహాయ కార్యదర్శి పి.గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయి

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ తదితర అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నిబద్ధతతో అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. రాబోయే మూడు సంవత్సరాలు చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సమస్య పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాలను ప్రత్యేక నిధుల ద్వారా ప్రజలకు అందిస్తామని తెలిపారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బీసీసీబీ జిల్లా డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ తిరుపతి రవీందర్, కొయ్యడ సైదులు గౌడ్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, బాబా షరీఫ్, బద్రి గాలయ్య, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, వెన్ రెడ్డి సంధ్యా రాజు, ఎండి హన్ను, ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, దేప రమ్య రాజు, మొగుదాల రమేష్, పిల్లలమర్రి మధుసూదన్ తదితర నాయకులతో పాటు ఆయా వార్డుల ఇన్చార్జులు పాల్గొన్నారు.

# పుట్టగూడెం అంగన్వాడి పిల్లలకు పలకల పంపిణీ

**రాజాపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం పుట్టగూడెం తండా లో అంగన్వాడీ స్కూల్ పిల్లలకు శనివారం పలకలు, బలపాలను సర్పంచ్ రాంజీ నాయక్ చౌహాన్ అందజేశారు. అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసి, గ్రామంలో జనన మరణా రికార్డులు, పోషక పదార్థాలు పిల్లలకు తల్లులకు పంపిణీ వివరాలు అంగన్వాడీ టీచర్ సైనాజ్బేగం ద్వారా తెలుసుకున్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు



# సిపిఎం పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరిక

**ఆలేరు ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని మూడో వార్డుకు చెందిన డివైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి మంగ అరవింద్, సిపిఎం పార్టీ నాయకులు మంగ మౌనిక, మొగిలిపాక కృష్ణ, పర్రి దయాకర్, గంధ మల్ల శోభన్ బాబు, యువజన సంఘం నాయకులు శ్రావణ్ ఉదయ్ కార్తీక్ వంశీ భరత్ నాని భాను బాబా చింటూ చరణ్ శివ భరత్ వికాసులతోపాటు మరో వందమంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో కీలకమైన పాత్ర పోషించాలని వారికి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, నాయకులు కొలుపుల హరినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బింగి లతా రవి, నాలుగో వార్డు అభ్యర్థి బీజాని కళ్యాణి మధు, మూడో



వార్డు అభ్యర్థి యట శివ, రెండో వార్డ్ అభ్యర్థి కనకమ్మ వెంకటేష్, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి



**ఆలేరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

గతంలో బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు వార్డు అభివృద్ధి ఏమి జరగలేదు కాబట్టి ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అని 8 వార్డు అభ్యర్థి పాము అనిత ఓటర్లను కోరారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లు ఇల్లు తిరుగుతూ ఓటర్లను కలిసి ఓటు వేయాలని చెప్తున్నారు. వార్డులో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి నా వంతు ఎంతో కృషి చేశామన్నారు. అదేవిధంగా గెలిపించినట్లయితే ఇంకా ఇందిరమ్మ ఇండ్లు ఏప్రిల్ నెలలో మంజూరు చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి రాష్ట్ర మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, బాలదే రాములు, మర్రెడ్డి వెంకటరెడ్డి, పరంజ్యోతి, మధు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల రద్దుతో శ్రమజీవులకు అన్యాయం జరుగుతుంది

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు సామాన్య శ్రమజీవులకు నడ్డి విరుస్తోందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీర్ అన్నారు,శనివారం నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అశోక్ రెడ్డి కి కార్మిక సంఘం నాయకులతో కలిసి కలిసి,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా షేక్ బషీర్ మాట్లాడుతూ,దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి,కార్పొరేట్ లకు మేలు చేసేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు,బ్రిటీష్ కాలం నాటి బానిసత్వ పని పద్ధతులను గుర్తు చేస్తూ, పని గంటలను మళ్లీ 12 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు కొత్త చట్టాల వల్ల కార్మికులకు కనీస వేతనం అడిగే హక్కు ఉండదనరు,ఉద్యోగ భద్రత పూర్తిగా కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు,పేదలపై కేంద్ర ప్రభుత్వం కేవలం కార్మికులనే కాకుండా,రైతు సంక్షేమాన్ని కూడా దెబ్బతీస్తోందనరు,విద్యుత్ సంస్కరణల పేరుతో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి రైతులపై భారం వేస్తున్నారు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు నిధుల కోత



విధిస్తున్నారు,ప్రజా వ్యతిరేక చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటంలో కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనలని బషీర్ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలోమున్సిపల్ కార్మికులు మహేష్, ఇమ్మాను యేలు,శివ,జానీ,లక్ష్మి ,తదితరులు ఉన్నారు.

## ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

### నందికొండను ఓటింగ్ శాతంలో అగ్రస్థానంలో నిలపాలని కమిషనర్ విజ్ఞప్తి

### ఓటు వేయడానికి ఆధార్ లేదా ఓటర్ ఐడీ ఒరిజినల్ కార్డులు తప్పనిసరి

### నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి పిలుపు

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి రాబోయే ఎన్నికల్లో నందికొండ మున్సిపాలిటీలో ఓటింగ్ శాతంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని మున్సిపల్ కమిషనర్ ఏ.అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల సన్నద్ధతపై కీలక ప్రకటన చేశారు,ఓటర్లు ఎవరూ కూడా డబ్బు,మద్యం లేదా ఇతర ప్రలోభాలకు గురికావద్దనరు,మీ మనస్సాక్షి ప్రకారం స్వచ్ఛందంగా ఓటు వేయాలని




కోరారు, పోలింగ్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు లేదా ఓటర్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని స్పష్టం చేశారు,నందికొండ ప్రజలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకొని మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు,మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత అనువైన ప్రదేశాల్లో 8 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశాం ఈ నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహించబడుతుంది అనంతరం 13వ తేదీన మిర్యాలగూడ మార్కెట్ యార్డ్ లో ఓట్ల లెక్కింపు చేపడతాము అని కమిషనర్ వివరించారు, ప్రచార పర్వం ఊపందుకున్న తరుణంలో అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దు

### మైనార్టీ గురుకుల పాఠశాల అధికారులకు వినతి అందజేసిన అఖిలపక్షం నాయకులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షల ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ సంఘం అసిస్టెంట్ సెక్రెటరీ కయూమ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ... తుంగతుర్తి ప్రాంతంలో సరైన వసతులు లేవనే సాకుతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేలేదని హెచ్చరించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు నూతన ప్రభుత్వ భవనాన్ని మంజూరు చేయాలని సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తడకమళ్ళ రవికుమార్, గొపగాని రమేష్, నారాయణదాసు నాగరాజు, ఉప్పుల నాగమల్లు బొజ్జ సాయికిరణ్, సాయి కృష్ణ , మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆదేశాలతో 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుమయ్య తబస్సుం షఫీఖ్ అహ్మద్ కు మద్దతు ప్రకటించిన ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్

భువనగిరి,ఫిబ్రవరి 7

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న,సుమయ్య తబస్సుం షఫీఖ్ అహ్మద్ (జావీద్) గెలుపు లో భాగంగా కాంగ్రెస్ పార్టీ 31వ వార్డు నుండి,ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి గా ఫర్వీన్,ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్ లు తప్పుకొని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో,తన సంపూర్ణ మద్దతు ప్రకటించి,ఎన్నికల ప్రచారం నిర్వహించ డం జరిగింది.ఈ సందర్భంగా వారు







మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, ప్రయాణం,రైతులకు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ డబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం పంపిణి,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు.అదే విధంగా గతం లో 30,వ వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు శఫీఖ్ అహ్మద్ పేద ప్రజలకు అత్యధిక ఇండ్లు ఇప్పిం చారని గుర్తు చేశారు. అలాగే 31వ వార్డు లో గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు,మన కౌన్సిలర్ గా సబిహా సుల్తానా షఫీఖ్ అహ్మద్ ను గెలిపించుకొని 31వ,వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుకుం దామని అన్నారు.ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 3 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారం లో మాజీ కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్,ఎండీ మజహర్ డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి షాదీఖానా చైర్మన్ ఎండీ ఏజాస్,ఎండీ హామెద్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆబెద్ అలీ నాయకులు జలీల్ షరీఫ్ఎండీ సలీం,ఎండీ మసూద్ ఎండీ సలీం, ఎండీ అఫ్జు,మహిళా నాయకురాలు మాటూరి అచ్చాలు, బానోత్ అనూష బానోత్ నరేందర్ ఖలీఖ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఎంఆర్సి లో ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

గరిడేపల్లి,ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):

ఎస్ఎస్ సి--2026 పరీక్షల్లో గరిడేపల్లి మండలం నుంచి 100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో గరిడేపల్లి మండల వనరుల కేంద్రం (ఎంఆర్సి)లో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ ఎన్. స్రవంతి పరిశీలకురాలిగా హాజరై, విద్యార్థుల ఫలితాల మెరుగుదల కోసం పలు కీలక సూచనలు చేశారు.మండలం



లోని పదవ తరగతి విద్యార్థులందరూ ప్రణాళికబద్ధంగా స్పెషల్ క్లాస్ షెడ్యూల్ ప్రకారం చదువుకొని,ప్రతి విద్యార్థి 100% ఉత్తీర్ణత సాధించడంతో పాటు ప్రతి సబ్జెక్టులో 70% పైగా మార్కులు సాధించే లా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని సూచించారు.ఉపాధ్యా యులు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, తల్లిదండ్రులతో సమన్వయం పెంచుకో వాలని,ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం, రోజువారీ పునశ్చరణ,మోడల్ పరీక్షల నిర్వహణ, బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యమవ ుతాయని సమావేశంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఎం.సువర్ణ, పి.పిచ్చయ్య,వై .కనకయ్య, వై.నరస కుమారి,పి.వీరబాబు, నరసింహారా వు,సతీష్,వై. శైలజ,సీఆర్పీలు రామకృ ష్ణ,అశోక్ కుమార్,వై.ఉమ,నాగేంద్ర, మణి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 19వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు విస్తృత ప్రచారం

## 19వ వార్డు అభివృద్ధి కొల్ల కోటిరెడ్డితోనే సాధ్యం

## ఏకగ్రీవ కౌన్సిలర్ ఎర్నేని కుసుమ బాబు ప్రచారం

కోదాడ టౌన్,ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల రణరంగంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం హోరెత్తుతోంది. శనివారం 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొల్ల కోటిరెడ్డికి మద్దతుగా, ఇప్పటికే 31వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికై చరిత్ర సృష్టించిన మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు విస్తృత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి, కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన 'హస్తం' పై ఓటు వేసి కొల్ల కోటిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కుసుమ బాబు మాట్లాడుతూ.. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో అందుతున్న ఆరు గ్యారెంటీల పథకాలు మరియు పౌర సరఫరాల శాఖ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు కోదాడ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలే అజెండాగా.. 19వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, డ్రైనేజీ సమస్యల పరిష్కారం మరియు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చేయడమే కొల్ల కోటిరెడ్డి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీలో కాంగ్రెస్ మూడు వార్డులు ఏకగ్రీవం చేస్తుందని, అదే ఊపుతో మిగిలిన వార్డుల్లో కూడా క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అభ్యర్థి కొల్ల కోటిరెడ్డి మాట్లాడుతూ.. తనకు మద్దతుగా



ప్రచారానికి వచ్చిన ఏకగ్రీవ కౌన్సిలర్ కుసుమ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ మందలపు శేషయ్య, మునగాల మాజీ ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, నలజాల శ్రీనివాస్, డేగ శ్రీధర్, ఈర్ల రోజారమణి,ముంద్ర రామారావు, రంగారావు,యాదగిరి, డీసీ వెంకట్ రెడ్డి,మౌలానా, హాజీ నాయక్,వార్డు కాంగ్రెస్ నాయకులు, భారీ సంఖ్యలో మహిళలు మరియు యువజన విభాగం కార్యకర్తలు పాల్గొని "కాంగ్రెస్ పార్టీ జిందాబాద్" అంటూ నినాదాలతో వార్డును హోరెత్తించారు.



## తిరుమలగిరి మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరవేయాలి: మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(ప్రజా జ్యోతి):

ప్రజలను నమ్మించి మోసం చేసినా కాంగ్రెస్ పార్టీని ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో ఓడించి తిరుమలగిరి మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరవేయాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం తిరుమలగిరి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 11, 3, 4 వార్డుల్లో అభ్యర్థులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు బి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే తిరుమలగిరి మున్సిపల్ పై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన మోసపూరితంగా సాగుతుందని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవిని కచ్చితంగా డైవర్షన్ చేయాలని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీలో పెన్షన్లు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్కు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి





ఫిబ్రవరి 7 వేములపల్లి (ప్రజా జ్యోతి)

మండలంలోని మొల్కపట్నం గ్రామంలో గంజి పుల్లమ్మ అనారోగ్యం కారణంగా శనివారం మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జేరిపోతుల గిరిబాబు,పందుల జానికిరాములు, కానుగు రాములు, నవీన్, నాగరాజు, శేఖర్, అర్జున్, లింగయ్య, నాగేందర్, వినోదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాపు లైసెన్స్ రద్దు చేసిన వ్యవసాయ శాఖ అధికారి

**ఈ- విధానం పాటించకపోవడంతో చర్యలు**

**తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని అన్నారం గ్రామం లోని శ్రీరామ ఫర్టిలైజర్ దుకాణం లైసెన్స్ సస్పెండ్ చేసినట్లు తుంగతుర్తి వ్యవసాయ శాఖ ఏ డి ఏ రమేష్ బాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా అమ్మకాలను యాప్ ద్వారా బుక్ చేసిన తర్వాత అమ్మాలని నియమాల్ని పెట్టిన అట్టి నియమాలను అతిక్రమించి యాప్ లో బుక్ చేయకుండానే యూరియా అమ్మిన కారణంగా అతని లైసెన్స్ సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఏ డీలర్ అయినా కానీ యూరియా యాప్ లో రైతులు బుక్ చేసుకున్న తర్వాతనే తన ఈ- పాస్ మిషన్ ద్వారా నమోదు చేసి రైతులకు విక్రయించాల్సి ఉంటుందన్నారు. చాలామంది ఈ విధానాన్ని అమలు చేయకపోవడం సరికాదన్నారు. ప్రతి దుకాణం యజమాని రికార్డులను సక్రమంగా మైంటైన్ చేయాలని స్టాక్ రిజిస్టర్ సరిపోయే విధంగా ఉండాలని తెలిపారు. మందులను కూడా నమోదు చేసి ఉంచాలన్నారు. లైసెన్స్ డీలర్ల వద్దనే పురుగు మందులను కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా యూరియాను కానీ పురుగుమందులను కానీ విక్రయిస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుందని హెచ్చరించారు.

### నెట్ ఫలితాల్లో పెండ్లిపాకల యువకుడి ప్రతిభ

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 7, ( ప్రజా జ్యోతి):

మండలంలోని పెండ్లిపాకల గ్రామానికి చెందిన యువకుడు జాతీయ అర్హత పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచాడు. గ్రామానికి చెందిన పేర్ల వెంకటయ్య కుమారుడు పేర్ల జికేందర్ ఇటీవల విడుదలైన నెట్ ఫలితాల్లో జానపద సాహిత్యం విభాగంలో పీహెచ్‌డీ ప్రవేశానికి అర్హత సాధించాడు.నిరుపేద కుటుంబానికి చెందిన జికేందర్ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు అభ్యసిస్తూ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణం. పట్టుదలతో చదువుతూ లక్ష్యసాధనకు కృషి చేయడంతో ఈ ఫలితం సాధ్యమైంది.జికేందర్ సాధించిన ఈ ఘనతపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



# అవకాశం ఇవ్వండి 12వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

**ఎమ్మె స్ నగర్ దుస్థితికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణం**

**ఎమ్మెస్ నగర్ అభివృద్ధికి అంకితం**

**ఒక్క అవకాశం ఇవ్వండి ఎమ్మెస్ నగర్ రూపురేఖలు మారుస్తా**

**నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా**

**12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ముమ్మర ప్రచారం**

**- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన జుకూరి విజయ అంజయ్య**

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):**

అధికారం కోసం కాదు.. వార్డు ప్రజల సేవ కోసమే నేను మీ ముందుకు వచ్చాను. నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, 12వ వార్డును అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి చూపిస్తా" అని కోదాడ మున్సిపాలిటీ 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి జుకూరి విజయ అంజయ్య అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వారు వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్తూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

**సేవ చేయాలనే సంకల్పంతోనే పోటీ:**

ఈ సందర్భంగా జుకూరి విజయ అంజయ్య మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేయాలనే ఉద్దేశంతోనే తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచినట్లు తెలిపారు. సామాన్యుల కష్టాలు



తెలిసిన వ్యక్తిగా, వార్డులోని ప్రతి గల్లీలో నెలకొన్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. గతంలో పాలించిన వారు వార్డు అభివృద్ధిని విస్మరించారని, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమయ్యారని విమర్శించారు.

**అభివృద్ధిపై ప్రత్యేక హామీలు:**

ప్రచారంలో భాగంగా జుకూరి విజయ అంజయ్య వార్డు అభివృద్ధిపై తన స్పష్టమైన కార్యాచరణను ప్రకటించారు. ముఖ్యంగా వార్డులో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మేనిఫెస్టో ను ప్రజల ముందుంచారు.వార్డులోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా, మురుగునీటి పారుదల సాఫీగా జరిగేలా కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందేలా చూడటమే కాకుండా, పైపులైన్ల మరమ్మతులకు శాశ్వత పరిష్కారం,వార్డును 'క్లీన్ వార్డు'గా తీర్చిదిద్దేందుకు ప్రతిరోజూ చెత్త సేకరణ జరిగేలా పర్యవేక్షిస్తానని, వీధి దీపాల సమస్య లేకుండా హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "రాజకీయ స్వార్థం కోసం కాకుండా, పుట్టిన గడ్డపై ఉన్న మమకారంతో వార్డు సేవకురాలిగా పనిచేయాలని పోటీ చేస్తున్నాను. వార్డులో ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తాను" అని స్పష్టం చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా తనకు ఒక్క అవకాశం ఇస్తే, 12వ వార్డును కోదాడ మున్సిపాలిటీలోనే ఆదర్శ వార్డుగా నిలబెడతానని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెస్ నగర్ అభివృద్ధికి అంకితం..

**కాలనీ సమస్యల పరిష్కారమే లక్ష్యమని వెల్లడి**

కోదాడ మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలోని ఎమ్మెస్ నగర్ లో



స్వతంత్ర అభ్యర్థి జుకూరి విజయ అంజయ్య ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది.ఆమె ఎమ్మెస్ నగర్‌లో విస్తృతంగా పర్యటించి, కాలనీవాసుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆమెకు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా జుకూరి విజయ అంజయ్య మాట్లాడుతూ,ఎమ్మెస్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు తనను కలిచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన వెంటనే ఈ కాలనీ రూపురేఖలు మారుస్తానని పలు కీలక హామీలు ఇచ్చారు.

**గత పాలకుల వైఫల్యంపై విమర్శలు:**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెస్ నగర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ గెలిచిన వారు ఓట్లు వేయించుకున్నాక కాలనీ వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. వర్షాకాలం వస్తే రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తూ వ్యాధుల బారిన పడుతున్నారని గుర్తు చేశారు.వార్డు ప్రజలు తనను గెలిపిస్తే.. బాధ్యత చేపట్టిన వెంటనే ఎమ్మెస్ నగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీకాలనీలోని ప్రతి వీధిలో నాణ్యమైన సీసీ రోడ్లను నిర్మించి, బురద నుంచి విముక్తి,మురుగునీరు సాఫీగా వెళ్లేలా పక్కా డ్రైనేజీ లైన్లు నిర్మిస్తానని, కాలనీ పారిశుద్ధ్యంపై రాజీ పడబోనని స్పష్టం చేశారు.

**అభివృద్ధి చేసే సేవకురాలిగా నన్ను గెలిపించండి:**

పదవుల కోసం కాకుండా, ప్రజల సమస్యలపై పోరాడాలనే సంకల్పంతోనే తాను స్వతంత్ర అభ్యర్థిగా నిలబడ్డానని విజయ అంజయ్య పేర్కొన్నారు. ఎన్నడూ అందుబాటులో లేని వ్యక్తులకు కాకుండా, మీ మధ్యే ఉంటూ మీ కష్టాలలో పాలుపంచుకునే తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని విన్నవించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెస్ నగర్ కాలనీ మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు జై కొట్టారు.



# ఆలేరు 4 వ వార్డు అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి ని గెలిపించండి

**ఆలేరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**



ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ( ఎం) అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి ని గెలిపించాలని
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శనివారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఆలేరు 4 వ వార్డు సిపిఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి గెలుపు కోరుతూ జరిగిన ఇంటి ఇంటికి ప్రచారం, ర్యాలీ,కాటమయ్య బజార్ లో జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొనీఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించి ప్రజలకొరకు పనిచేసేవారికి పట్టం కట్టాలన్నారు. గతంలో అధికారంలో ఉన్నవారు ఆలేరు అభివృద్ధి చేసింది లేదని ,ప్రస్తుతం అదే విధానం కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారు ప్రజల కోసం నిరంతరం పనిచేసే వారిని గెలిపించుకోవడం వలన ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు .పాలకవర్గంలో ప్రజా గొంతుకగా పనిచేస్తారని , ప్రజా సమస్యలు పరిష్కారం కాని యెడల సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.అలా కాకుండా డబ్బుతో ,మందుతో రాజకీయాలకు వచ్చే వారు ప్రజలకు సేవ చేయలేరని వారు సంపాదన కోసం రాజకీయాలకు వస్తారని తెలియజేశారు..ఐదు సంవత్సరాలపాటు ప్రజలు నాయకులను ఎన్ని కష్టాలు వచ్చినా భరించవలసి వస్తుందన్నారు. గతపాలకవర్గంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలిపోయాయని ఆలేరు పట్టణంలో మురుగు కాలువల నిర్మాణం సీసీ రోడ్డు నిర్మాణం కమ్యూనిటీ హాల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకవర్గం విఫలమైందని ఐదు సంవత్సరాల కాలంలో కనీసం చెత్త డంపింగ్ యార్డ్ ను సైతం ఏర్పాటు చేసుకోవాలని దీన వ్యవస్థలో మున్సిపల్ వర్గం ఐదేళ్ల పాలన గడిచిపోయిందని అన్నారు.రాబోయే పాలవర్గంలో కమ్యూనిస్టులను ఒక్కరైనా గెలిస్తే ప్రజా సమస్యలపై నిరంతరం పాలకవర్గాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి జరుగుతుందన్నారు. నాల్గవ వార్డులో గతంలో గెలిచినవారు వార్డును గాలికి వదిలేసిన విషయం మీకు తెలిసింది అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటి సభ్యులు,ఎంపి ఇక్బాల్ బొలగాని జయరాములు నాయకులు మోరీగాడి రమేష్ ,సిపిఎం మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, వడ్డేమాన్ బాలరాజు, గనగాని మల్లేష్ ,నల్ల మాస తులసయ్య, సంగీ రాజు ,తాళ్లపల్లి గణేష్ ,బొప్పిడి యాదగిరి, చెన్న రాజేష్ ,కాసుల నరేష్ ,మోరిగాడి రాజు, లక్ష్మణ్ ,అశోక్ ,అంజయ్య, యాసరపు ప్రసాద్, గొడుగు దాసు, ఎండి మతిన్ ఎండి ఖలీల్ ఎండి అమీర్ ,మో రిగాడు పుష్ప ,స్వరూప ,చంద్రకళ ,ఐలి అంజమ్మ ,చంద్రకళ ,మోరిగాడి అనిత, వాలి ,చౌడబోయిన యాదగిరితదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌కు శ్రీరామరక్ష

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):**



ప్రజాపాలనలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన విస్తృత సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని 13 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించి సంపూర్ణ విజయాన్ని సాధించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం హోరెత్తింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజలను కలిసి, తమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులకు మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రజల నుంచి లభించిన ఆదరణ కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే ఆరు గ్యారెంటీల అమలుతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్‌లుగా గెలిపిస్తే ప్రతి వార్డును ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులతో పాటు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నందికొండలో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు

**గడప గడపకూ చేరుతున్న అభ్యర్థులు**

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హామీల జల్లు**

**12 వార్డులో అభ్యర్థులలో ఇంటింట ప్రచారం**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా భావిస్తు ఈ ఎన్నికల్లో 12 వార్డుల్లోనూ అభ్యర్థులు తమ ప్రచారాన్ని అత్యంత వైభవంగా కొనసాగిస్తున్నారు,అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రచారాన్ని హోరెత్తించారు అయితే శనివారం నల్గొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రచారంలో పాల్గొని అభ్యర్థులకు జోష్ నెంబర్,హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ అభ్యర్థులు గడప గడపకూ ప్రచారం చేస్తూ ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది,1వ వార్డు అభ్యర్థి యాడికి నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో మహిళా గర్జన కనిపిస్తోంది,మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఆమె ప్రచారం సాగిస్తున్నారు,2వ వార్డు అభ్యర్థి నటువ నరేందర్ యువతను ఉత్సాహపరుస్తూ వార్డులో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు,3వ వార్డు అభ్యర్థి గొడవర్తి రాజా ప్రసాద్ సీనియర్ నాయకులు తన అనుభవంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలను తెలుసుకుంటూ,ప్రణాళికను వివరిస్తు విద్యా,ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేస్తానని హామీ ఇస్తున్నారు,4వ వార్డు అభ్యర్థి మంద గౌతమి ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు, 5వ వార్డు అభ్యర్థి పామర్థ బాబురావు తన అనుభవంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రతిజ్ఞ చేశారు,6వ వార్డు అభ్యర్థి ఆంగోతు చందులాల్ గిరిజన,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన గళాన్ని వినిపిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు 7వ వార్డు అభ్యర్థి మైలపల్లి జానకి ప్రతి ఇంటికీ వెళ్లి కాంగ్రెస్ గ్యారంటీలను వివరిస్తూ ప్రజా మద్దతు కూడగడుతున్నారు,8వ వార్డు అభ్యర్థి దేవుళ్ళ శివపార్వతి భక్తిశ్రద్ధలతో,సేవా దృక్పథంతో వార్డు ప్రజల ఆశీస్సులు కోరుతూ పాదయాత్ర చేస్తున్నారు,9వ వార్డు అభ్యర్థి ఇర్ల రామకృష్ణ సీనియర్ నాయకులు తన అనుభవంతో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ,వార్డులోని సమస్యల పరిష్కారమే తన తొలి



ప్రాధాన్యతని చెబుతున్నారు,10వ వార్డు అభ్యర్థి వి. వెనిష విద్యావంతురాలిగా వార్డు అభివృద్ధికి కొత్త విజన్‌తో ముందుకు సాగుతూ ఓటర్ల మనసు గెలుచుకుంటున్నారు,11వ వార్డు అభ్యర్థి పగడాల నాగరాజు కార్యకర్తలతో కలిసి వార్డును చుట్టేస్తూ,కాంగ్రెస్ జెండాను రెపరెపలాడిస్తున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా తన అనుభవాన్ని వార్డు ప్రజలకు వివరిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక ప్రచారంతో దూసుకుపోతున్నాను,12వ వార్డు అభ్యర్థి మానస స్వర్ణ వార్డు చివర వరకు పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాల్లో తోడుంటానని భరోసా ఇస్తున్నారు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో ప్రజా నీరాజనం ప్రతి వార్డులోనూ అభ్యర్థు లకు మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలుకుతున్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రజా సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఓటర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,12 వార్డుల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని,నందికొండ మున్సిపాలిటీలో హస్తం ప్రభంజనం సృష్టించబోతోందని పార్టీ సీనియర్ నాయకులు,ధిమా వ్యక్తం చేస్తున్నారు,



# ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యం.. ఓటరు అవగాహన ర్యాలీ




**భూదాన్ పోచంపల్లి, (ప్రజా జ్యోతి):**

ఓటరు అవగాహన మరియు చైతన్య కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఓటు హక్కుపై అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారు ప్రతి ఓటరు తప్పనిసరిగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని నినాదాలు చేశారు. అనంతరం నేతాజీ చౌరస్తా వద్ద ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుంటామని, ఇతరులను కూడా ఓటు వేయాలని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా సంఘ సభ్యులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలు కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే

## ఊరకుంట కట్ట ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి -- గ్రామ ప్రజల ధర్నా

**గుండాల, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):**

నూనెగూడెం గ్రామ పరిధిలోని ఊరకుంట కట్టను ధ్వంసం చేసిన వారిపై వాల్టా-2002 చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని



గ్రామ మాజీ సర్పంచ్ తూనం రమేష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నూనెగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కుంట కట్ట ధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 390లో ఉన్న ఊరకుంట కట్టను గుత్తేదారు గత పదిహేను రోజులుగా ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేసి, ఫిల్లర్ గుంతలు తీసి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు చేపట్టారని ఆరోపించారు. ఈ విషయాన్ని మండల రెవెన్యూ,ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్మాణ పనులు నిలిపివేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు,కుంటలు గ్రామాల పర్యావరణ సమతౌల్యానికి, భూగర్భ జలాల పరిరక్షణకు ఎంతో ముఖ్యమని, వాటిని ధ్వంసం చేయడం అన్యాయమని అన్నారు. వెంటనే నిర్మాణ పనులు నిలిపివేసి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో పాటు న్యాయపోరాటానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆలేటి మల్లారెడ్డి,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తూనం సతీష్,జిట్ట మల్లేష్,బత్తిని నాగరాజు,ఎగ్గడి నరేష్,బండి సాయి,శ్రీనివాస్ రెడ్డి,గన్న రాంరెడ్డి,కాసాని యాదగిరి,పాడిచేటి యాదగిరి,కారుపోతుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతర నూతన కమిటీ ఎన్నిక

## మార్చి 4 నుంచి ఐదు రోజుల పాటు ఉత్సవాలు

చింతలపాలెం ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) : మండలంలోని దొండపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా శుక్రవారం నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. మార్చి 4వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. గ్రామస్తుల సమక్షంలో జరిగిన కమిటీ ఎన్నికలో జాతర కమిటీ చైర్మన్‌గా కలగట్ల కోటిరెడ్డి, వైస్ చైర్మన్‌గా చెన్నకేశి వెంకయ్య యాదవ్, సెక్రటరీగా చిలకల నాగార్జున్ రెడ్డి, ట్రెజరరుగా మధిర శంకర్ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,



చిన్నబోయిన వీర్రాజు, సాలే శివ, ఆవులూరి శ్రీనివాస్ రెడ్డిలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుణ్ణం రమాదేవి నాగిరెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ గుణ్ణం విజయభాస్కర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. జాతరను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నూతన కమిటీ సభ్యులు కోరారు.

# మోత్కూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

**మోత్కూర్ ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ప్రజలను



కోరారు. మోత్కూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు జరిగిన ఈ ర్యాలీలో గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలతో మోత్కూరు పట్టణాన్ని మారుమోగించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 11 మంది బిఆర్ఎస్ అభ్యర్థులు, పార్టీ బలపరిచిన ఒక సీపీఎం అభ్యర్థిని కలిపి మొత్తం 12 వార్డుల్లోనూ గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు. మోత్కూరు మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులన్నీ బిఆర్ఎస్ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ, ట్యాంక్ బండ్ నిర్మాణం, డివైడర్ల ఏర్పాటు, స్ట్రీట్ లైట్ల అభివృద్ధి వంటి పనులు తమ ప్రభుత్వ కృషికి నిదర్శనమన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

**హాలియా,ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి)**



హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రిన్సిపాల్ జీ. యశస్విని,కరస్పాండెంట్ యన్.ఆకాంక్ష,కలెక్టర్ సుష్మిత, ఎమ్మెల్యే జీ.విరజిత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి జే.రమ్య శ్రీ సీఎం బి.మణి కంఠ,గవర్నర్ గా సిహెచ్.చైత్ర లు వ్యవహరించి అందరిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులకు విలువైన అనుభవాన్ని అందిస్తుందని అన్నారు.ఉపాధ్యాయులుగా పనిచేసినపుడు వారి బోధన వెనుక ఉన్న శ్రమను బాధ్యతగా తీసుకొని అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యండి.కరీం,సతీష్, రాజు,నరేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చండూరు కాంగ్రెస్ అభ్యర్థుల జోరైన ప్రచారం

**చండూరు, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి)**

చండూరు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాట్రోత్ సుగుణ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి,6వ వార్డు కాంగ్రెస్ పుర పీఠం అభ్యర్థి కోడి శ్రీనివాసులు ,10 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కటకం రమేష్,లు వారి వార్డుల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు వార్డు తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేపట్టిన అభ్యర్థులు ప్రజలను నేరుగా కలుసుకుని తమ సమస్యలను తెలుసుకున్నారు.ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ హామీలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను అభ్యర్థులు ప్రజలకు వివరించారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేస్తామని, ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండే పాలన అందిస్తామని అభ్యర్థులు తెలిపారు. మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలేరులో బిజెపి జెండా ఎగరడం ఖాయం



**ఆలేరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ జెండా ఎగరడం ఖాయమని అందుకు ప్రతి ఒక్క ఓటరు కమలం పువ్వు గుర్తుకు పై ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ఇన్చార్జి వీరారెడ్డి, జయం రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో భరత్ నగర్ లో ఎనిమిదో వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్నర్ మీటింగ్ అనంతరం మాట్లాడుతూ ఎనిమిదవ వార్డు బిజెపి పార్టీ అభ్యర్థి బోట్ల సంపత్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వార్డు సభ్యులకు పది సంవత్సరాల నుంచి సేవలు చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నారు అన్నారు. బైకులు పెట్టుకొని ఇప్పుడు కల్లబొల్లి మాటలతో ప్రచారానికి వచ్చి ఓట్లు అడుగుతారు వారికి బుద్ధి చెప్పే విధంగా బొట్ల సంపతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. విద్య వైద్యం మీద అవగాహన కలిగిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పిల్లల చదువుకు నిత్యం ఉపయోగపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ , జిల్లా నాయకులు చిరిగే శ్రీనివాస్,కంతల శంకర్, బోట్ల నిహారిక, పట్టణ అధ్యక్షుడు గంగేష్, భాస్కర్ ,స్వామి ,నరేందర్ ,కృష్ణ ,మహేందర్, మల్లారెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసిన గ్రామస్తులు



**చింతపల్లి ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి)**

విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు దిగజారి ప్రవర్తించాడు.గురివుగా రక్షణ ఉండాల్సిన పంతులే ఉపాధ్యాయు వృత్తికె మచ్చతెచ్చాడు. మండల పరిధిలోని వీటి నగర్ లో ఉన్న ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నా జెరుపుల దేవుల నాయక్ ని గ్రామస్తులు దేహశుద్ధి చేశారు.మద్యం మత్తులో విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో గ్రామస్తులు ఆగ్రహించారు.జరుపుల దేవుల నాయక్ స్వస్థలం చింతపల్లి మండలంలోని జరుపులతండా.ఇతడు 2024 సంవత్సరంలో ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు.ఇతని పోస్టింగ్ తక్కళ్ళపల్లి గ్రామంలో కాగా డిపీటేష మీద వీ.టి నగర్ లోని ప్రాధమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఇతనికి ఉద్యోగం వచ్చి 20 నెలలు గడవకముందే ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం దారునమని గ్రామస్తులు మండిపడ్డారు. అయితే 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో గమనించిన స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు సమాచారం.ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి పిర్యాదు అందలేదని చెప్పారు.ఈ సంఘటన విద్యాశాఖ అధికారులకు తెలవడంతో విచారణ చేపట్టిన అధికారులు దేవుల నాయక్ ను వీధుల నుండి సస్పెండ్ అడర్ చేశారు.



# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి



**ఆలేరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఐదో వార్డు అభ్యర్థిగా మోరిగాడి మాధవి వెంకటేష్ పోటీ చేస్తున్నానని అందుకు ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని ఆలేరు గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఉంది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికికూడా తట్టెడు మన్ను కూడా పోయలేని చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యం..ఓటరు అవగాహన సదస్సు



**మోత్కూర్ ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఓటరు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు పాత్ర గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. సదస్సులో మాట్లాడిన వక్తలు, ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అధికారం అని, ప్రతి ఓటు సమాజ భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ అమలు సమయంలో పాటించాల్సిన నిబంధనలు, పోలింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓటరు గుర్తింపు కార్డు ప్రాధాన్యతపై వివరించారు. అలాగే యువత, మహిళలు, వృద్ధులు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొని ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేయాలని కోరారు. ఈ అవగాహన సదస్సు ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి, ఓటింగ్ శాతం మరింత పెరుగుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోత్కూరులో బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ 1500 బైకులతో శక్తివంతమైన ప్రచారం

**మోత్కూరు ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 1500 బైకులతో సాగిన ఈ ర్యాలీ మోత్కూరు పట్టణాన్ని గులాబీ జెండాలతో ముస్తాబు చేసింది. ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్న తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, మోత్కూరు మున్సిపాలిటీ సమన్వయకర్త నేవూరి ధర్మేందర్ రెడ్డి లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజల్లో పార్టీకి ఆదరణ పెరిగిందని తెలిపారు. మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం కీలకమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో పట్టణాన్ని ఉత్సాహభరితం చేశారు.

# పోచంపల్లి మున్సిపాలిటీపై హోరాహోరీ "రాజకీయ పోరు"

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):**

భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల సమరం తారాస్థాయికి చేరుకుంది. మున్సిపాలిటీపై ఆధిపత్యం కోసం ప్రధాన రాజకీయ పార్టీలు రంగంలోకి దిగి వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొని రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రతి వార్డును కైవసం చేసుకునే లక్ష్యంతో పార్టీలు ఇంటింటి ప్రచారం, కార్నర్ సమావేశాలు, రోడ్ షోలు నిర్వహిస్తూ తమ బలాన్ని ప్రదర్శిస్తున్నాయి. అభ్యర్థులు అభివృద్ధి నినాదాలు, సంక్షేమ హామీలతో పాటు అధికార పార్టీల వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకువస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలులో లోపాలు వంటి అంశాలు ప్రచారంలో ప్రధాన అస్త్రాలుగా మారాయి. అధికార పార్టీపై ప్రతిపక్షాలు విమర్శల వర్షం కురిపిస్తుండగా, అధికార పార్టీ మాత్రం తమ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుకు తెస్తోంది. మున్సిపాలిటీపై పట్టు సాధించడం ద్వారా స్థానిక రాజకీయాల్లో పైచేయి సాధించాలనే లక్ష్యంతో అన్ని పార్టీలు రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నాయి. నేతల పరస్పర విమర్శలు, ఆరోపణలు ఎన్నికల పోటీని మరింత ఉత్కంఠభరితంగా మార్చుతున్నాయి. మొత్తంగా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్ఠాత్మకంగా మారి, ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# కోదాడను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్సే..

## ఐదో వార్డులో కందుల చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

## బిఆర్ఎస్ నాయకులువనపర్తి లక్ష్మీనారాయణ

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 07( ప్రజాజ్యోతి)**

కోదాడ పట్టణ సమగ్ర అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని, గత పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఐదో వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కందుల చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో గల శ్రీరంగాపురం, గణేష్ నగర్ ప్రాంతాల్లో ఆయన అభ్యర్థి కందుల చంద్రశేఖర్‌తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గులాబీ జెండాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్ పాలన,ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, 2020 మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించిన తర్వాత, గత నాలుగు ఏళ్లలో బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీష చేసిన అభివృద్ధితో పట్టణం రూపురేఖలు మారిపోయాయని గుర్తు చేశారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ఆధునిక స్మశానవాటికల (వైకుంఠధామాలు) నిర్మాణం, ఆహ్లాదకరమైన పార్కుల అభివృద్ధి కోదాడ నాలుగు వైపులా వీధి దీపాలు,సెంటర్ లైటింగ్ వంటి పనులు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. ఐదో వార్డులో గతంలో కందుల చంద్రశేఖర్ చేసిన అభివృద్ధి పనులు ప్రతి గడపకూ తెలుసని ఆయన అన్నారు.

**కాంగ్రెస్ హయాంలో స్తంభించిన అభివృద్ధి:**

గత రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా" కోదాడ పరిస్థితి తయారైందని, కనీసం ఒక తట్టెడు మట్టి తీసిన దాఖలాలు కూడా లేవని మండిపడ్డారు. అభివృద్ధి శూన్యమైన కాంగ్రెస్ పాలనకు, ప్రగతిశీల బీఆర్ఎస్ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

**రెండోసారి ఆశీర్వదించండి:**

గత ఎన్నికల్లో శ్రీరంగాపురం, గణేష్ నగర్ ప్రజలు కందుల చంద్రశేఖర్‌కు అఖండ మెజార్టీని అందించారని, అదే స్ఫూర్తితో



ఈసారి కూడా ఆయనను ఆదరించాలని కోరారు. వార్డు సమస్యల పట్ల అవగాహన ఉన్న అభ్యర్థిగా చంద్రశేఖర్ గెలుపు వార్డు అభివృద్ధికి ఎంతో అవసరమని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ,"గత ఐదేళ్ల కాలంలో వార్డు ప్రజల సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టాను. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేశాను. నేను చేసిన ఈ అభివృద్ధిని చూసి, మరోసారి నాకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను" అని అన్నారు. వార్డును మరిన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు తనను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆయన మద్దతుదారులు మరియు వార్డు ప్రజలు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 31వ వార్డు ఎన్నికల ప్రచారం లో గెలుపే లక్ష్యం గా దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుమయ్య తబస్సుం శఫీఖ్ అహ్మద్

**భువనగిరి,ఫిబ్రవరి 7**

(ప్రజాజ్యోతి)భువనగిరి,పట్టణంలోని మున్సిపల్ 31,వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుమయ్య,తబస్సుం గెలుపు దిశగా ఎన్నికల ప్రచారం నిర్వహించి చేతి గుర్తు సీరియల్ నెంబర్ ట3ఊపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటరు మహాశాయులను కోరారు. ఈ సందర్బంగా,వార్డు ప్రజలు, ఓటర్లను,ఉద్దేశించి మాజీ కౌన్సిలర్లు శఫీఖ్ అహ్మద్ వెంకట్ నర్సింగ్ మాట్లాడుతూ,మద్దతు తెలిపిన కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఇస్తియాక్ అహ్మద్ లు మాట్లాడుతూ అనునిత్యం,పేద ప్రజల కొరకు తపన పడే కాంగ్రెస్,పార్టీ అభ్యర్థి సుమయ్య తబస్సుం అని అన్నారు. 31,వ వార్డులో మొదటగా గెలవగానే మొదటి విడతలో కోటి, రూపాయ లతో,31వ వార్డు,లో సీసీ, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం వీధి లైట్లు,వార్డు లో గల్లీ గల్లీ కి సీసీ కెమెరాలు,మరియు కమ్యూనిటి హాల్ నిర్మాణం,అలాగే ప్రదానం గా మంచి నీటి సౌకర్యం తో ఉచితంగా వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయిస్తానని వార్డు ప్రజలకు మాట ఇచ్చారు. దానితో పాటు,గడప గడప కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తానని తెలిపారు. కావున31వ,వార్డు ఓటరు మహాశా యులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు,సీరియల్ నెంబర్ 3పై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు..



# పంచాయతీ భవన నిర్మాణాన్ని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు



**గుండాల, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం వివాదాస్పదంగా మారింది. గ్రామ అభివృద్ధికి కీలకమైన పంచాయతీ భవన నిర్మాణ పనులను కొందరు ప్రతిపక్ష నేతలు, వార్డు సభ్యులు అడ్డుకోవడం సమంజసం కాదని గ్రామ సర్పంచ్ మద్దెపురం కొండమ్మ తీవ్రంగా విమర్శించారు. ఇరిగేషన్ శాఖ ఏఈ సర్వే చేసి సూచించిన స్థలంలోనే పంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభించామని ఆమె స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు సులభంగా అందించేందుకు ఈ భవనం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాల్సిన సమయంలో రాజకీయ కారణాలతో పనులను అడ్డుకోవడం దురదృష్టకరమని ఆమె అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువు సికం ప్రాంతంలో స్మశాన వాటిక నిర్మాణం చేపట్టిన విషయాన్ని, ఊరకుంటలో డంపింగ్ యార్డ్ నిర్మాణ విషయాలను ఈ సందర్భంగా సర్పంచ్ గుర్తు చేశారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు రాజకీయాలకు అతీతంగా కొనసాగాల్సిన అవసరం ఉందని, ప్రజల ప్రయోజనాల కోసం అందరూ కలిసి రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అండెం ప్రశాంత్ రెడ్డి, కప్పర కనకా రెడ్డి, అండేం లక్ష్మారెడ్డి, జిట్టే సత్తయ్య, రాజశేఖర్ రెడ్డి, బుసిగంపుల కిష్టయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకంటి అన్నపూర్ణని అత్యధిక మెజారిటీతో గెలిపించండి..

## రెండవ వార్డు లో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ప్రచారం

**హాలియా,ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల్లో హాలియాలోని 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నకేరికంటి అన్నపూర్ణ సైదులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కోరారు. శనివారం రెండవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీలు అంతర్గత రహదారులు విద్యుత్ సమస్యలు పరిష్కారం కావాలంటే అది కేవలం అధికార పార్టీ మాత్రమే సాధ్యమన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేసే అధికార పార్టీ అభ్యర్థి నకిరేరికంటి అన్నపూర్ణ సైదులు



చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి పిసిసి సెక్రటరీ కొండేటి మల్లయ్య, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి, చంద్రశేఖర్ రెడ్డి కాకునూరి నారాయణ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వేంపటి శ్రీనివాస్, రావుల చిన్న బిక్షం యాదవ్,రాజా రమేష్ యాదవ్,సర్పంచ్ లు మధన్ మోహన్ రెడ్డి పగడాల సైదులు,రావుల శ్రీనివాస్ యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ గర్భాశయ ఫైబ్రాయిడ్‌ను అధునాతన చికిత్సతో తొలగించి ప్రాణాలు నిలిపిన యశోద హాస్పిటల్ వైద్య బృందం

## ముందస్తు పరీక్షలతో వ్యాధి నిర్ధారించే అధినాతన టెక్నాలజీ ఉంది

**- ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జోత్స్న**




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 07,( ప్రజాజ్యోతి ):**

క్లిష్ట మైన లాప్రోస్కోపిక్ బయాక్టమి శస్త్ర చికిత్సతో భారీ గర్భాశయ ఫైబ్రాయిడ్ ను విజయవంతంగా తొలగించి 21 సంవత్సరాల యువతి ప్రాణాలను కాపాడారు మలక్పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్వాగత్ గ్రాండ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘటన వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన అథ్లేట్ అయిన ఓ యువతి విపరీతమైన పొత్తికడుపు నొప్పి, అధిక మాసిక రక్తస్రావం వంటి సమస్యలతో ఇటీవల యశోద ఆసుపత్రిలో చేరారని, అల్ట్రా సౌండ్ ఎంఆర్ఐ పరీక్షల్లో గర్భాశయంలో భారీ ఫైబ్రాయిడ్స్ ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. యువతి వయసు గర్భాశయ సంరక్షణ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఆస్పత్రికి చెందిన ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ యం వి జ్యోత్స్న ఆధ్వర్యంలో వైద్య బృందం అధునాతన వైద్య పరికరాలు ఉపయోగించి చిన్న రంధ్రం ద్వారా విజయవంతంగా ఫైబ్రాయిడ్ లను తొలగించినట్లు తెలిపారు. దీంతో పది రోజుల్లోనే రోగి కోలుకొని సాధారణ స్థితికి వచ్చిందన్నారు. మారుతున్న ఆధునిక జీవనశైలి తోపాటు, జెనెటిక్ ప్రాబ్లం వల్ల మహిళల్లో గర్భాశయ ఫైబ్రాయిడ్ లు వచ్చే అవకాశం ఉందని, ఇవి మొదటి దశలోనే గుర్తించినట్లయితే తొలగించడం సులభం అని డాక్టర్ జోత్స్నా అన్నారు. ఎంతటి కష్టతరమైన ఫైబ్రాయిడ్ ను తొలగించాలన్న యశోద ఆసుపత్రిలో ఉన్నతస్థాయి వైద్య పరికరాలు, నైపుణ్యం కలిగిన వైద్యులు అందుబాటులో ఉన్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర. పి ఆర్ ఓ ఏ వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు కోసం కాదు సేవ కోసం వస్తున్న దీవించండి



**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

రాజకీయాలంటే కుమ్ములాటలు,విమర్శలు అనుకునే వాళ్ళం నందికొండ మున్సిపాలిటీ ఏడవ వార్డులో ఒక అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమవుతోంది వార్డు అభ్యర్థి మైలపల్లి జానకి వెంకటేశ్వర్లు చేస్తున్న ప్రచారం ఇప్పుడు ఓట్ల కోసం సాగుతున్న యాత్రలా లేదు అది ఒక తల్లి తన బిడ్డల కష్టాలు చూడటానికి,ఒక చెల్లెలు తన అన్నల క్షేమం కోరడానికి వస్తున్న ఆత్మీయ పలకరింపు లా సాగుతోంది శనివారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో ఇంటింట ప్రచారంలో రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు అభ్యర్థి ప్రచారంలో ఒక హృదయ విదారక దృశ్యం కనిపించింది వార్డులోని ఒక అవ్వను పలకరించినప్పుడు,ఆ అవ్వ వణుకుతున్న చేతులతో జానకమ్మ చేతిని పట్టుకుని కళ్ల నీళ్లు పెట్టుకుంది ఆ క్షణంలో జానకి అభ్యర్థిలా కాకుండా,ఆ ఇంటి బిడ్డలా మారిపోయి,ఆ అవ్వ కళ్లు తుడిచి నేనున్నాను అవ్వా నీ కష్టం తీర్చేవరకు నీ వెంటే ఉంటాను అని ఇచ్చిన భరోసా అక్కడ ఉన్న వారందరినీ కలచివేసింది,మున్సిపల్ కుర్చీలో కూర్చోవడం నా లక్ష్యం కాదు మీ కష్టాల్లో మీతో పాటు నడవడమే నా ఆశయం అని ఆమె చెబుతుంటే,అది ఓటర్ల మనసుల లోతుల్లోకి వెళ్తోంది,వీధి వీధినా తిరుగుతూ చిన్నారిని ఎత్తుకుని ముద్దాడటం,వృద్ధులకు ధైర్యం చెప్పడం చూస్తుంటే ఆమెను ఓ నాయకురాలిగా కంటే,తమ కుటుంబ సభ్యురాలిగా ప్రజలు స్వీకరిస్తున్నారు,నేను మీ ఇంట్లో మనిషిని మీ బాధ నాకు తెలుసు ఓటు వేయమని అడగడానికి కంటే ముందు,మీ కష్టాల్లో భాగం పంచుకోవడానికి వచ్చాను అంటూ ఆమె చేస్తున్న అభ్యర్థన వార్డులో ప్రకంపనలు సృష్టిస్తోంది,అధికారం ఎవరికైనా వస్తుంది కానీ ప్రజల మనసు గెలుచుకోవడం కొందరికే సాధ్యం,మైలపల్లి జానకి వెంకటేశ్వర్లు ఇప్పుడు ఓట్ల కంటే ఎక్కువగా ప్రజల ఆశీస్సులను,ప్రేమని సంపాదించుకుంటున్నారు,ఏడవ వార్డు గడప గడపన ఆమె పేరు ఒక నామజపంలా వినిపిస్తోంది,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,ఓబిసి నాయకులు జంగన్న,మైనార్టీ నాయకులు ముజీబ్,వేణు,జయ ‸రాం,మత్స్య కారు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి



**ఆలేరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలనీ పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు సురుపంగ శివలింగం, దొడ్డి యాదగిరి, సిలువేరు జైపాల్, భానోతు భాస్కర్ నాయక్ లు అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ డ కాలేజీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగ గత నవంబర్ ఇరవై ఆరవ తేదీన నిర్వహించిన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది.

# ఆలేరులో ఓటర్ అవగాహన

**ఆలేరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

ప్రజలందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు గురికా వద్దని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించి ముందుగా ర్యాలీ చేసి ఓటర్లతోటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్లు ఆంజనేయులు, సత్యాంజనేయ




ప్రసాద్, అనురాధ ,హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్, తిరుపతిరెడ్డి, ఉమా శంకర్, సత్తిరెడ్డి, ఉదయ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

## తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

**తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(ప్రజా జ్యోతి):**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశాల మేరకు శనివారం తిరుమలగిరి పట్టణంలో 13 వ వార్డు అభ్యర్థి కందుకూరి శారద నాగరాజు కు మద్దతుగా వార్డు ఇన్చార్జి తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శారద నాగరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ... పదేళ్ల పరిపాలించిన బిఆర్ఎస్ హయాంలో తిరుమలగిరి మున్సిపాలిటీ లో ఎలాంటి పరిపాలన చేశారు ప్రజలకు తెలుసని ఎద్దేవ చేశారు. అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ఎమ్మెల్యే మందుల సామెల్ నియోజకవర్గంలో పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న ప్రతి సమస్యను ఎమ్మెల్యే శామ్యూల్ పరిష్కరిస్తారని తెలిపారు. మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సేవ నుండి..ప్రజా సేవలోకి..!

## 14 వార్డు బరిలో దూసుకు పోతున్న వనం సైదులు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 07,( ప్రజాజ్యోతి ):**

నిన్నటి వరకు ఆర్ఎంపీగా వార్డు ప్రజలకు వైద్య సేవలు చేసిన వనం సైదులు ఇప్పుడు ప్రజా సేవ చేసేందుకు కౌన్సిలర్ గా పోటీ చేసి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు 14 వ అవార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వనం సైదులు. ఆర్ఎంపీ వైద్యుడిగా వార్డులో అందరికీ సైదులు సుపరిచితుడుగా, మృదుస్వభావిగా, గుర్తింపు పొందాడు. ఈ అంశం ప్రస్తుతం వనం సైదులుకి ఎన్నికల్లో కలిసోచ్చే అంశం. వార్డులో సమస్యల పై కూడా స్పందించి పరిష్కరించడంలో ముందుంటాడనే పేరు కూడా సైదులుకు ఉంది. దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) సహకారం, కాంగ్రెస్ అధికార పార్టీగా ఉండటంతో సైదులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నాడు. తనను ఆదరిస్తే అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేస్తానన్నారు. ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ కలిసి రావటంతో అవార్డులో వనం సైదులు గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# అధిక మెజారిటీతో గెలిపించండి. అభివృద్ధి చేస్తా..పారా సత్యవతి



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):**

పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని 35 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పారా సత్యవతి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 35 వార్డులో ఆమె విస్తృతంగా పర్యటించరు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు బొట్టు పెట్టి మరి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, చందు నాగేశ్వరరావు, వేముల శ్రీను, వేముల నాగేశ్వరరావు, గంధం శ్రీను, రాముడు, కారుమంచి శ్రీను, సురబోయిన వెంకట్, లచ్చిమల్ల శ్రీను, సన్నీరు మురళి, రాము, ప్రవీణ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ



**ఆలేరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

ఆలేరు మున్సిపాలిటీలో అభివృద్ధి సంక్షేమంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రతి వార్డులో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, ఎగిడి శ్రీశైలం, బీజాన భాస్కర్, సాగర్ రెడ్డి, అంగిడి ఆంజనేయులు, చిక్క శ్రావణ్, క్రాంతి నాయక్, దూసరి మురళి, తదితరులు పాల్గొన్నారు

## 2వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిని లావుడ్యా ఉషా రమేశ్ ముమ్మర ప్రచారం

కోదాడ టౌన్,ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 2వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిని లావుడ్యా ఉషా రమేశ్ శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావుడ్యా ఉషా రమేశ్ మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యురాలిగా భావించి యాపిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు లేకుండా చూస్తానన్నారు. మధ్యతరగతి గృహిణిగా తనకు ప్రజల అవసరాలు తెలుసునని అన్నారు. వార్డులో శాంతియుత వాతావరణం నెలకొనాలంటే తన ఎన్నిక తప్పనిసరి అని ప్రజలు గమనించాలని కోరారు. వార్డు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందన్నారు. ప్రచారంలో ఆమె వెంట పలువురు మహిళలు ఉన్నారు.



# కార్మికులను కట్టుబానిసలను చేయడానికే లేబర్ కోడులు: గంటా నాగన్న



**నూతనకల్, ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):**

ఫిబ్రవరి 12న నాలుగు లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగన్న కోరారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో జిల్లా శ్రామిక హమాలీ ం మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టియూ) ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికవర్గం జయప్రదం చేయాలని కోరారు. కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం 44 చట్టాలను, నాలుగు లేబర్ కోడులుగా తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ నాలుగు లేబర్ కోడుల వల్ల కార్మికుల హక్కులు కోల్పోయి కట్టుబానిసలుగా మారే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. నాలుగు లేబర్ కోడుల రద్దు కోసం ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు నాగన్న. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు నకరికంటే సంజీవ, రవి, సైదులు, వెంకన్న, మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డు అభ్యర్థిని గెలిపించాలి

**ఆలేరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఐదో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మొరిగాడి మాధవి వెంకటేష్ గెలుపు కోసం రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ఓటు అభ్యర్థించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కటకం చిన్న వెంకటేష్,



బొద్దుల వెంకటేష్, అనిల్ ,శివ, యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# నివాసాల మధ్య శ్మశానవాటిక... ప్రహరీ గోడ నిర్మించాలని వినతి పత్రం

**చింతలపాలెం ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :**

చింతలపాలెం గ్రామంలోని గ్రామ నడిబొడ్డున ప్రజల నివాసాల మధ్య ఉన్న ఒక వర్గానికి చెందిన శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్మశానవాటికలో ఉన్న సమాధులు బయట నుంచి కనిపించడంతో చుట్టుపక్కల నివసిస్తున్నవారు, రోజు స్కూళ్లకు వెళ్లే చిన్న పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారు. అదే విధంగా శ్మశానవాటిక నిర్వహణ సరిగా లేకపోవడం, ప్రహరీ గోడ లేకపోవడంతో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొని, అంటు రోగాలు వ్యాపించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ అంకమ్మ తిరుపతమ్మ ఆలయం పక్కనే ఈ శ్మశానవాటిక ఉండటంతో గుడికి వచ్చే భక్తులకు కూడా అసౌకర్యం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని శ్మశానవాటిక చుట్టూ వెంటనే ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించి, నిర్వహణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ మేరకు చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగుల్ మీరా కు, చింతలపాలెం మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మోర్తాల వెంకట రెడ్డి సమక్షంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంజి హనుమంతరావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## మాటలకే పరిమితం కాని పాలన... పనుల తోనే సమాధానం చెబుతున్న సర్పంచ్



**తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(ప్రజా జ్యోతి):**

గ్రామంలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలో గ్రామ సర్పంచ్ దూసుకుపోతున్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురై గుంతలు గా మారి వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న గ్రామ ప్రధాన రహదారిపై గ్రామ సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ మట్టి పోయించి రాకపోకలకు ఉపశమనం కలిగించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలులోకి వస్తున్నాడంతో గ్రామంలో అభివృద్ధి వాతావరణం నెలకొంది. అలాగే దోమల బెడద తో ఇబ్బంది పడుతున్న ప్రజల ఆరోగ్య భద్రతపై దృష్టి సారించి గ్రామమంతా మందు స్ప్రే చేయించి పారిశుద్ధ్య చర్యలను మరింత వేగవంతం చేశారు. సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకత్వాన్ని సర్పంచ్ ప్రదర్శిస్తున్నారని సర్పంచ్ మనోజ్ తీసుకుంటున్న ఈ చర్యలతో గ్రామంలో పరిశుభ్ర తతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్పష్టమవుతోంది. మాటల రాజకీయాలకు స్వస్తి పలుకుతూ పనుల రాజకీయాలతో గ్రామ అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్న సర్పంచ్ పనితీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

### 8 వ వార్డులో హోరాహోరి ప్రచారం



**చండూరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో 8 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూతరాజు దశరథ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాడు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,పింఛన్లు, ఉచిత బస్సు సౌకర్యాల గురించి వివరిస్తూ ఇంటింటా ప్రచారం కొనసాగిస్తున్నారు. వార్డులో అభివృద్ధి, డ్రైనేజీ,త్రాగునీరు సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

నూతనకల్.ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):

అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో నేడు (ఆదివారం) ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కామునిపల్లి విద్యాసాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ జిల్లా అందత్వ నివారణ కమిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఇట్టి వైద్య శిబిరంలో అన్ని రకాల కంటి సమస్యల కు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఉచిత ఆపరేషన్ తో పాటు భోజన వసతి రవాణా సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారు తమ ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకురావాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలన్నారు.

# 48 డివిజన్‌లలో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**రోడ్ షో లో పాల్గొన్న**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు**

**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో విస్తృత ప్రచారం**

**నల్లగొండ జనవరి 7(ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ కంచుకోట అని, ఈనెల 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి చారిత్రాత్మక తీర్పు ఇవ్వాలని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం 11, 6, 7, 8, 9, 10, 25 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేట్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో రూ. 2,200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు వేగంగా ప్రగతి పథంలో ఉన్నాయని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి చేస్తానని అడుగుతారు పేర్కొన్నారు.నల్లగొండలో ప్రభుత్వ నిధులతో పాటు తన కుమారుడు ప్రతిక్ రెడ్డి జ్ఞాపకార్థం ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రూ. 8.50కోట్లతో కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ బొట్టుగూడ ఉన్నత పాఠశాలను కార్పొరేటర్ స్థాయి పాఠశాలను మించి నిర్మించి అదే స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. తనను ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన ఇక్కడి ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని తెలిపారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను సూపర్ స్మార్ట్ సిటీగా చేయడమే తన ధ్యేయమని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 8వ వార్డును దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. 11వ డివిజన్లోని మామిళ్ళగూడెంలో 3 నెలల్లోనే సీసీ రోడ్డును పూర్తి చేయిస్తానని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్లాట్ ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.అన్ని డివిజన్లో మిగిలి ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఏ సమస్య ఉన్న మీ కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని అన్నారు.ఈనెల 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి,11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి దండంపల్లి నాగజ్యోతి పరశురాం,6 వ డివిజన్ అభ్యర్థి కర్నాటి సునంద కరుణాకర్ రెడ్డి, 7వ డివిజన్ అభ్యర్థి అయితగోని రాధాస్వామి, 8వ డివిజన్ అభ్యర్థి వజ్జ సంతోషిని రమేష్ యాదవ్, 9వ డివిజన్ అభ్యర్థి ఆంగోతు ప్రదీప్ నాయక్, 10వ డివిజన్ అభ్యర్థి చిన్నాల జానయ్య, 25వ డివిజన్ అభ్యర్థి జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారులిపాల్గొన్నార.

## మోత్కూర్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే

**మాట కాదు పని మోత్కూర్లో కాంగ్రెస్ ప్రజలు ఆశీర్వాదం ఖాయం ..మంత్రి సీతక్క**

**మోత్కూర్, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి మోత్కూర్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని రాష్ట్ర మంత్రి సీతక్క స్పష్టమైన పిలుపునిచ్చారు. శుక్రవారం మోత్కూరులో నిర్వహించిన విస్తృత ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని ఉత్సాహభరితంగా ప్రసంగించారు. ప్రజల మాటను, ప్రజల అవసరాలను పట్టించుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి సీతక్క అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నామని, రైతులు మరియు గృహ వినియోగదారులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కల్పిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.

మాటల రాజకీయాలు కాకుండా, చేతల్లో కనిపించే పాలన కాంగ్రెస్ ప్రత్యేకత అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలు, రైతులు, కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు భరోసా, భద్రత, అభివృద్ధి అన్నీ కలిసివస్తున్నాయని ఆమె అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయించేవేనని, మోత్కూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించగల శక్తి కాంగ్రెస్‌కే ఉందని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మోత్కూర్ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పాల్గొని మాట్లాడుతూ, మోత్కూర్ పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. మోత్కూర్ మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ప్రతి ఇంటికి న్యాయం జరిగేలా పాలన సాగిస్తోందని మందుల సామెల్ తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా పట్టణానికి శాశ్వత అభివృద్ధి తీసుకురావచ్చని ఆయన ప్రజలను కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నేతలు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్‌కు మద్దతుగా నినాదాలు చేశారు.



# ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్న గండూరి జనార్ధన్



చండూరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో 8వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండూరి జనార్ధన్ ఇంటింటా ప్రచారం కొనసాగిస్తూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా వివరిస్తూ ప్రస్తుత, కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తూ ప్రచారం నిర్వహించాడు. ఈ యొక్క ప్రచారంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 07,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి మాట్లాడుతూవిద్యార్థులు ఈరోజు ఏ బాధ్యతలు అయితే నిర్వహించారో ఆ బాధ్యతలు భవిష్యత్తులో కూడా నిర్వహించే విధంగా కృషి చేయాలని, కష్టపడినప్పుడు ఫలితం ఖచ్చితంగా వస్తుందని ఫలితాలను అనుభవించడం కోసం ప్రయత్నం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా



ప్రధానోపాధ్యాయులుగా రుత్విక్, ముఖ్యమంత్రిగా సమీర్, విద్యాశాఖ మంత్రి గా జ్యోత్స్న , కలెక్టర్ గా యోగేశ్వరి, సబ్ కలెక్టర్ గా కరిష్మా, డీఈవోగా నిఖిత, ఎం ఈ ఓ గా గౌతమి,ఏ ఏ పి సి చైర్మన్ గా లిఖిత,ఎంపి, ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే లుగా అంకిత, పవన్, అరవింద్, దివ్య , హర్షిత ఉపాధ్యాయులు గా వివిధ హోదాలను నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వివిధ హోదాల బాధ్యులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై దామోదర్ రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, వి మాధవి, టి శ్రీనివాసరెడ్డి, డి జలరాం, చంద్రకళ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**అభివృద్ధే అజెండా వ్యక్తిగత విమర్శలు నా రాజకీయ సంస్కృతి కాదు**

చండూరు, ఫిబ్రవరి07 ( ప్రజా జ్యోతి):

చండూరు మున్సిపాలిటీలోని 1వ, 2వ 7వ 8వ వార్డులలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చారు. తాను ఎవరిలాగా వ్యక్తిగత విమర్శలకు దిగకుండా, ప్రజల అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తూ రాజకీయాలు చేస్తానని స్పష్టం చేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో ఇదే ప్రాంతంలో పోటీ చేసిన కోడి వెంకన్న పార్టీకి వెన్నుపోటు పొడిచి బయటకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీని నమ్ముకుని అవకాశాలు పొందిన వారు పార్టీకి ద్రోహం చేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మునుగోడు నియోజకవర్గానికి రూ.560 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతుల అభివృద్ధిలో తన పాత్రను వివరించారు. అభివృద్ధే తన రాజకీయ పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,7వ వార్డు అభ్యర్థి తాడిశెట్టి నందిని సంతోష్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

# ఆలేరులో కారు జోరు

ఆలేరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి

ఆలేరు మున్సిపల్ కేంద్రంలో 12 వార్డుల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కారు జోరుగా ఉందని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఆరవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే దొంగ హామీలు ఇచ్చి ఇంతవరకు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఆలేరులో 12 వార్డుల్లో కారు జోరు కనిపిస్తుంది అన్నారు. ఆలేరులో మున్సిపల్ పీఠం కైవసం చేసుకునేందుకు సిద్ధమయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పట్టణ




సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, ఆరో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాయాపురం శ్రీనివాస్, జంపాల దశరథ, కూల నర్సింలు, ఎల్లేషు, రాము, మహేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ హయాంలోనే చౌటుప్పల్ అభివృద్ధి

**మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**

**బీఆర్ఎస్, సిపిఎం మిత్రపక్షల అభ్యర్థులనే గెలిపించాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిన**

**కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి**

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి) : చౌటుప్పల్ మున్సిపాలిటీలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 1, 2, 13, 12, 9, 10, 19, 16, 20వ వార్డులలో శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జాంగిర్ తదితర నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు బీఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థులను భారీ మెజార్టీతో కౌన్సిలర్ లు గా గెలిపించి చౌటుప్పల్ మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ మిత్రపక్షల జెండాను ఎగురవేయాలని ఆయన కోరారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే చౌటుప్పల్ ను మున్సిపాలిటీ కేంద్రంగా, ఆర్డీవో డివిజన్గా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అలాగే 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, అండర్గ్రౌండ్ డ్రైనేజీ వంటి కీలక అభివృద్ధి పనులన్నీ టీఆర్ఎస్ హయాంలోనే చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా చౌటుప్పల్ లో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని విమర్శించారు. మంత్రి పదవి ఆశలో రాజగోపాల్ రెడ్డికి మునుగోడు, చౌటుప్పల్ అభివృద్ధిపై దృష్టి లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే చౌటుప్పల్ను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ బీఆర్ఎస్ సిపిఎం మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపిస్తేనే చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి గెలిచిన తర్వాత సంక్షేమ పథకాలు తుంగలో తొక్కిందని అన్నారు. మళ్ళీ ఆ పార్టీకి ఓటు వేయొద్దని మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులని గెలిపించాలని కోరారు. తర్వాత రాష్ట్రంలో వచ్చే ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తాడూరి పరమేష్, అత్తర్ పాష, దండ అరుణ్ కుమార్, బత్తుల శ్రీశైలం, గోశిక సుమతీ కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, పెద్దింటి బుచ్చిరెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సుర్వి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గోపనగోని లక్ష్మణ్ గౌడ్, ఖయ్యూం పాషా తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల సాగు తో అధిక ఆదాయం



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 7( ప్రజాజ్యోతి)**

తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని అందించే కూరగాయల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చు అని ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యం రాజు అన్నారు. మండలంలోని గుడిబండ గ్రామం లో సాగు అవుతున్న కూరగాయలు తోటలను సందర్శించి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయతీలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల పందేల నిర్మాణానికి ఎకరానికి లక్ష రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. కూరగాయల సాగు చేసే రైతులు తక్కువ సమయంలో ఎక్కువ పంటలతో పాటు అధిక ఆదాయాన్ని సాధించే అవకాశం ఉందన్నారు. వరి పంటతో పాటు ఉద్యాన పంటల సాగు పైన కూడా రైతులు దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రణాళిక నిధుల నుండి కూరగాయలు పండించే 50% రాయుతి పైన రైతులకు ప్లాస్టిక్ బుట్టలు అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో రైతులు మహమ్మద్ రఫీ, చింత నర్సింహా రెడ్డి, కరీం, చేతుల గోవర్ధన్, వెంకయ్య, నర్సింహా, జహిర్, నారాపు రెడ్డి, గౌస్, మహబూబ్ అలీ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఐదో వార్డులో జోరుగా బీజేపీ ప్రచారం

## అభ్యర్థి కొమ్ము రాందాస్ ఇంటింటా పర్యటన

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఐదో వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొమ్ము రాందాస్ తన మద్దతుదారులతో కలిసి వార్డులో విస్తృతంగా పర్యటిస్తున్నారు, శనివారం ఉదయం నుండే కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటిని సందర్శిస్తూ,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు,ఈ సందర్భంగా కొమ్ము రాందాస్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ఐదో వార్డు అభివృద్ధికి దూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, వార్డులో నెలకొన్న సమస్యలు,వీధి కుక్కలు. కోతుల నుంచి నిర్వహణ,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పన వంటి వి సమస్యలను పరిష్కరిస్తాను,తాను గెలిస్తే వార్డును ఆదర్శవంతంగా



తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు.రాందాస్ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకోండి. ఎ.వో పద్మజా

**రాజాపేట, ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి )**

మీ మొబైల్ నెంబర్ ను ఉపయోగించి రైతులు యూరియా బుకింగ్ అప్ లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు. రాజాపేట మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి పద్మజా అన్నారు. శనివారం రాజాపేట లొ రైతు వేదిక హల్ లొ జరిగిన సమావేశం లొ ఆమె మాట్లాడుతు జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగులో ప్రస్తుత స్టాక్ ను ఎవరైనా తనిఖీ చేయవచ్చని ఆమె తెలిపారు. యూరియా బుకింగ్ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు ఆర్వోఎఫ్ ఆర్ పట్టాదారులు నాన్ పట్టా రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు . మీ గుర్తింపును నిర్ధారించడానికి మరియు బుకింగ్ సురక్షితం చేయడానికి మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ కు ఒక వన్ టైం పాస్వర్డ్ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు అన్నారు. మీ బుకింగ్ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత మీరు రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీ సమర్థవంతంగా నిర్వహించడానికి



మీ సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్లు నిర్దిష్ట విరామాలతో బహుళ విడతలుగా విభజించబడతాయి. జిల్లాలోని ఏదైనా రిటైలర్ లేదా గ్రౌాజూ నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం మీకు ఉందన్నారు. మీరు మీ మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు. దయచేసి గమనించండి సాగు ట్యాబ్ లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీల్లేదు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్ గా ఉంటుంది ఆ తర్వాత ఉపయోగించకపోతే స్టాక్ ను తిరిగి సిస్టం లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువు ముగుస్తుంది. ఈ ఫర్టిలైజర్ యూరియా యాప్ అనేది మన జిల్లాలో రేపటినుండి అమలు లోకి వస్తుంది. రైతులు గమనించాల్సింది ఏమనగా రేపటినుండి యూరియా కేవలం ఆప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు.భౌతికంగా యూరియా డిస్ట్రిబ్యూషన్ జరగదని తెలిపారు. ఇ అవకాన్ని రైతులు వినియోగించు కోవాలని కోరారు.

# వడ్డేపల్లిలో ఇరువర్గాల వాదోపవాదనలతో నిలిచిపోతున్న పల్లె దావఖాన నిర్మాణ పనులు

## దావఖాన నిర్మాణ పనులు త్వరలో చేపడతాం: తహసీల్దార్ దేవ సింగ్

నాంపల్లి, ఫిబ్రవరి,07(ప్రజా జ్యోతి):మండలంలోని పావనంపల్లి, తుంగపాడు, టి పి గౌరారం, లక్ష్మణాపురం, ఎస్ డబ్ల్యూ లింగోటం, వడ్డేపల్లి, గ్రామాలకు కలిపి వడ్డేపల్లి గ్రామంలో అందరికీ వైద్యం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 2023- 24 లో పంచాయతీ రాజ్ నిధుల నుంచి రూ. 16 లక్షలు మంజూరు చేసింది. కానీ ఇంతవరకు ఒడ్డుపల్లిలో ఆరోగ్యప కేంద్రాన్ని నిర్మించలేదు. దొరకాలని నేర్పించడానికి తల పరిశీలనక వైద్య అధికారులు విచ్చేసి మూడు ,నాలుగు చోట్ల స్థలాన్ని పరిశీలించారు. ఈదమ్మ దేవాలయం వద్ద ఉన్న స్థలంలో నిర్మించాలని సూచించారు. కానీ కొన్ని అనివార్య కారణాలతో దవాఖాన నిర్మించలేదు. 2025 -26 లో ఏర్పడిన నూతన పాలకవర్గం కొలువుతీరిన తర్వాత అధికారుల సమాచారం మేరకు గ్రామంలో దావకాన నిర్మించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నూతన పాలకవర్గం గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభ ఏర్పాటు చేసి దావకాన స్థలం గుడి వద్దకు వెళ్లి స్థలాన్ని పరిశీలించి కంపచెట్లను జెసిపి సహాయంతో చెట్లను తొలగించారు. దావకానకు కావలసినంత స్థలాన్ని మాత్రమే పాలకవర్గం సర్వేయర్లతో మాట్లాడి సర్వే చేయించారు. స్థలం ఎస్టిమేషన్ వేయించి పంచాయతీరాజ్ అధికారులకు అందించారు. కానీ గ్రామంలో ఇరువర్గాల రాజకీయ నాయకుల వాదోపవాదాలతో ప్రజలకు అందాల్సిన ఆరోగ్య వైద్య సేవలను అందకుండా చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా దావకాన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.వారు గ్రూపు కేంద్రం నిర్మాణం తెరపైకి వచ్చింది. ఆరోగ్య ఉప కేంద్రం నిర్మించుటకు వైద్య అధికారులు గ్రామానికి వచ్చి పల్లె దవఖాన నిర్మాణం కొరకు మూడు, నాలుగు చోట్ల స్థలాన్ని పరిశీలించారు. ఈదమ్మ దేవాలయం వద్ద ఉన్న స్థలంలో నిర్మించాలని చెప్పారు. గ్రామంలో ఉన్న స్థానికుల సమాచారం,కాని,



గ్రామపంచాయతీ, మాజీ పాలకవర్గం పల్లె దవఖాన ను నిర్మించలేకపోయారు. గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం కొలువుదీరిన తర్వాత అధికారుల సమాచారం మేరకు గ్రామంలోని పల్లె దవఖాన నిర్మించాలని ఆదేశాలు ఇవ్వడంతో, గ్రామసభ ఏర్పాటు చేసుకుని గ్రామ ప్రజల సలహా మేరకు, ఈదమ్మ గుడి వద్దకు వెళ్లి స్థలాన్ని పరిశీలించి కంపచెట్లు ఉండడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం జెసిబి తోటి కంప చెట్లను తొలగించారు. ఇకనైనా పల్లె దావఖాన నిర్మిస్తారా, లేదా...! అని గ్రామ ప్రజలు సందిగ్ధంలో పడ్డారు. ప్రభుత్వ అధికారులు గ్రామం పైన చొరవ తీసుకొని పల్లె దవఖానను నిర్మించి వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. శనివారం నాంపల్లి మండల తహసీల్దార్ గూగులోత్ దేవ సింగ్ ,ఎస్సై లింగారెడ్డి వడ్డేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పల్లె దావకాన నిర్మాణ విషయంలో గ్రామంలో ఉన్న ఇరువర్గాల మధ్య ఘర్షణ జరుగుతున్నాయని, సమాచారం మేరకు వడ్డేపల్లి గ్రామానికి వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. ఈదమ్మ గుడి వద్ద రంగస్థలంలో దావఖాన చేపట్టాలని ఎమ్మార్వో తెలిపారు. అందుకు స్థానిక నాయకులు సోమవారం నాడు మరో స్థలాన్ని పరిశీలించాలని ఎమ్మార్వో ను కోరారు. స్థల నిర్ణయం బుధవారం కాకపోతే అధికారులు పరిశీలించిన ఈదమ్మ గుడి వద్ద త్వరలో పల్లె దవాఖాన పనులు చేపడతామని ఎమ్మార్వో అన్నారు.

## పదవ డివిజన్లో రోడ్ షో చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల

**నల్గొండ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ పదవ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నందికొండ శ్రీనివాస్ కు మద్దతుగా, శనివారం డివిజన్లో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డులను రిలీజ్ చేశారు.అనంతరం కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో నల్గొండను రూపురేఖలు మార్చామని అన్నారు. నల్గొండ ఎన్నో దశాబ్దాలుగా వెనుకబడిందని కేసీఆర్ నాయకత్వం లోని ఈరోజు ఇంత అభివృద్ధి జరిగిందని అన్నారు. కార్పొరేషన్ లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిస్తే కాంగ్రెస్కు బుద్ధి వస్తుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చేకుండ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. నల్లగొండలో గుమ్మల బుర్రి కోమటిరెడ్డి లీలల సర్కార్ నడుస్తుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అనంత నాగరాజు,పెద్దముని, మోహన్ కుమార్, ,మంజుల,కళ్యాణి ,పెద్ద



రాంరెడ్డి, ఇద్దయ,కృష్ణారెడ్డి,నాగిరెడ్డి ఎత్తున స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.